బీఆర్ఎస్ ప్రజల పక్షమే..

బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్‌గౌడ్

అడ్డగుట్ట, జనవరి 30 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇదిగో చేస్తాం.. అదిగో చేస్తాం.. అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఎలాంటి ప్రయోజనమైనా నేరుగా ప్రజలకు చేరేలా సుస్థిరమైన పాలనను బీఆర్ఎస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు అధికారానికి దూరమవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని కొంత మంది కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని, కానీ బీఆర్ఎస్ అధికారపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ఎల్లప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆకాంక్షలు, అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను పక్కదారి పట్టించి అధికారంలోకి వచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన తెలిపారు.

మహనీయుడు..జాతిపిత మహాత్మాగాంధీ

సికింద్రాబాద్‌లోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు

బేగంపేట్, జనవరి 30 : శాంతి, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు అరుణ, కిరణ్మయి, శేషు కుమారి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస్, హరికృష్ణ, లక్ష్మీపతి, సంతోశ్, కిశోర్, మహేశ్, ప్రేమ్‌కుమార్, జనార్దన్, అబ్బాస్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో ..

సికింద్రాబాద్, జనవరి 30: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని సికింద్రాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిలకలగూడలోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ హేమ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ నిత్యం అహింసా మార్గంలో సత్యమే పరమావధిగా జీవించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జలంధర్ రెడ్డి, ఓడియన్ శ్రీను, జాకీర్, మస్తాన్, శంకర్‌గౌడ్, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

న్యూ బోయిన్‌పల్లిలో..

కంటోన్మెంట్, జనవరి 30 : అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ చిరస్మరణీయుడని, ఆయన ఆశయాలు అనుసరణీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం జాతిపిత గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూ బోయిన్ పల్లిలోని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వీఆర్ ఆసుపత్రి ఎండీ. నంద కిషోర్, అజిత్, శ్రీకాంత్, షకీబ్, ప్రేమ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఐదవ వార్డులో..

మారేడ్‌పల్లి, జనవరి 30: జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కంటోన్మెంట్ ఐదవ వార్డు, బస్తీ కాలనీలో గాంధీ విగ్రహానికి, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మానేపల్లి రామారావు, గౌరీశంకర్, అమర్‌నాథ్, విజయ్ కుమార్, మానిక్ ప్రభు, ప్రకాశ్, రావికంటి రాజేశ్వర్ రావు, రాము, శ్రీరాములు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి : ఐదవ వార్డు మహాత్మాగాంధీనగర్ బస్తీలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దాల నర్సింహా, బస్తీ వాసులు

గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ దవాఖానలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, ఆర్ఎంఓ జయకృష్ణ, ప్రొఫెసర్ శ్రీహరి, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, తదితరులు - బన్సీలాల్‌పేట్

చిలకలగూడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ హేమ

న్యూబోయిన్‌పల్లిలోని బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, వీఆర్ ఆసుపత్రి ఎండీ నందకిశోర్

వాల్మీకినగర్ కమ్యూనిటీహాల్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న సామాజిక వేత్త తేలుకుంట సతీష్ గుప్తా, కాలనీ వాసులు. – మారేడ్‌పల్లి

చిలకలగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. చిలకలగూడలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపాలాల్, శివకుమార్, రాజ్యలక్ష్మి, గౌస్, జగన్ రెడ్డి, బాబా, తదితరులు పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, జనవరి 30

అక్రమ నిర్మాణాలు పట్టవా..!

చోద్యం చూస్తున్న బోర్డు అధికారులు

కంటోన్మెంట్, జనవరి 30 : కంటోన్మెంట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా బోర్డు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. బోర్డు పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఈ క్రమంలో కంటోన్మెంట్ మూడవవార్డు పరిధిలోని మడ్‌ఫోర్డ్ లోని బంగ్లా నంబర్ 219 నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డును నిర్మించారు. సమాచారం అందుకున్న కంటోన్మెంట్ బోర్డు అధికారులు మంగళవారం పోలీసుల సాయంతో దానిని కూల్చివేశారు. దీంతో షెడ్ యజమానికి బోర్డు అధికారుల మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. షెడ్‌ను కూల్చకుండా ఉండాలంటే వాటిని స్వయంగా తొలగించాలని, లేకపోతే బోర్డు సిబ్బంది కూల్చివేస్తారని చెప్పి అక్కడి నుంచి బోర్డు అధికారులు, సిబ్బంది తరలి వెళ్లారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత నేపథ్యంలో పరస్పరం వాగ్వాదం చేసుకుంటున్న భవన యజమాని, కంటోన్మెంట్ బోర్డు అధికారులు

మంత్రిని కలిసిన మాజీ ఎంపీ

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీ మందా జగన్నాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శివకుమార్‌లాల్ – బన్సీలాల్‌పేట్, జనవరి 30

టేబుల్ టెన్నిస్ విజేతలకు అభినందనలు

డాక్టర్ మహాలక్ష్మిని అభినందిస్తున్న డాక్టర్ రమేశ్‌రెడ్డి, డాక్టర్ రాజారావు

బన్సీలాల్‌పేట్, జనవరి 30 : టీఎస్‌టీటీఏ నిర్వహించిన రాష్ట్రస్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ – 2024 పోటీల్లో గాంధీ దవాఖాన వైద్యులు విజేతలుగా నిలిచారు. గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ మహాలక్ష్మి, డెర్మటాలజీ విభాగం డాక్టర్ సరిత డబుల్స్‌లో విజయం సాధించారు. విజేతలను గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ రెడ్డి, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వేణు, పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన సదస్సు..

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జనవరి 30 : క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమం మంగళవారం సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫెర్నినిస్ ఆసుపత్రి, సీ పాథ్ ల్యాబ్‌వారు క్యాన్సర్ స్క్రీనింగ్ , క్యాన్సర్ అవగాహన సదస్సును ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫెర్నినిస్ ఆసుపత్రి, సీ పాథ్ ల్యాబ్ టెస్టులు చేయడానికి సీతాఫల్‌మండి డివిజన్‌ను ఎంచుకున్నందుకు డివిజన్ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు . ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆసుపత్రి యాజమాన్యం, ల్యాబ్ సిబ్బందిని కార్పొరేటర్ హేమ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజనీ, డాక్టర్ ఉమాదేవి, వినయ్ కుమార్, సాయికాంత్ పాల్గొన్నారు.

హెపటైటిస్-బీ వ్యాక్సిన్ శిబిరం ప్రారంభం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ దవాఖానలో పనిచేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి హెపటైటిస్–బీ వ్యాక్సిన్ శిబిరాన్ని ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు, చిత్రంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు

- బన్సీలాల్‌పేట్

నేడు ఎల్లమ్మ దేవాలయ శిఖరాలకు కలశాభిషేకం

- ఉదయం 10: 30 నుంచి 12:30 వరకు దర్శనాలు నిలిపివేత

అమీర్‌పేట్, జనవరి 30 : బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న శ్రీ శతచండీ యాగ సహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. వేడుకల్లో భాగంగా బుధవారం శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య కంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి చేతుల మీదుగా దేవాలయ రాజగోపురం, ఇక్కడి ఆవరణలోని ఉప ఆలయాల శిఖరాలకు కలశాభిషేకం జరుగుతుందని దేవాలయ ఈవో కుంట నాగరాజు తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ విశేష పూజా కార్యక్రమాల సమయంలో భక్తులకు దర్శనాన్ని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా మంగళవారం దేవాలయంలోని యాగశాల వద్ద జరిగిన గోపూజల్లో ఆలయ ఈవో కుంట నాగరాజు, చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడడు ఎంబీ కృష్ణయాదవ్, తెలంగాణ దేవాదాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

పవర్ బోర్‌వెల్‌కు మరమ్మతులు

బొల్లారం, జనవరి 30: కంటోన్మెంట్ ఏడో వార్డు, తిరుమలగిరి ప్రాంతవాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్ పవర్ బోర్‌వెల్‌కు మరమ్మతులు చేపట్టి బస్తీవాసుల సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉమేశ్, జ్ఞానేశ్వర్, నర్సింగ్‌రావు, రాజేందర్, లూయిస్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ భాగస్వాములు కావాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 30 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ఆసక్తి కనబర్చాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల విద్యార్థులు సెల్‌ఫోన్లకు అలవాటుపడుతున్నారని, ఇది చదువులకే కాకుండా శారీరక మానసిక ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుందన్నారు. చదువులకు ప్రాముఖ్యతనిస్తూనే క్రీడలు, సామాజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమీర్‌పేట్, ఖైరతాబాద్ మండలాల పరిధిలోని గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్పోర్ట్స్ మీట్ –2024 ఘనంగా ప్రారంభమైంది. సనత్‌నగర్‌లోని జీహెచ్ఎంసీ మైదానంలో (పాతకార్మిక సంక్షేమ కేంద్రం) ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆయన.. మూడు రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు సత్తా చాటాలని అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో దాదాపు 60కి పైగా పాఠశాలల విద్యార్థులు ఖోఖో, క్రికెట్, టగ్ ఆఫ్ వార్, చెస్, రన్నింగ్, స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొంటున్నారని.. గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు అగస్టీన్, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి ఖుతుబుద్దీన్‌లు తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ స్పోర్ట్స్ మీట్ ముగింపు రోజు ఫిబ్రవరి 1న పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్ 2024 ప్రారంభోత్సవంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని , తదితరులు

ఓయూ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

వీసీ రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించలేని వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ రవీందర్ తక్షణమే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూ పరిపాలనా భవనంలోని వీసీ చాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ.. హేతుబద్ధత లేకుండా వర్సిటీలో పెంచిన అన్ని రకాల కోర్సుల ఫీజులను తగ్గించాలని అన్నారు. సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీని తొలగించి హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారిచే విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేడీస్ హాస్టళ్లలోని విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి పటిష్టమైన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికేతరులైన 'బీ సెక్యూర్' సంస్థ సెక్యూరిటీ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశం సైతం లభిస్తుందని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, కల్యాణ్, భగత్, అనిల్, అశ్విన్, సుశాంత్, అరుణ్, సాత్విక్, ధోని, జ్ఞానేశ్వర్, గణేశ్, సందీప్, అరవింద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వీసీ చాంబర్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ..

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి స్కూల్స్ చైర్మన్ మల్క కొమురయ్య తెలిపారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు కుత్బుల్లాపూర్ ప్లే గ్రౌండ్‌లో జరిగే క్రికెట్ పోటీలు ప్లే ఫోర్ మల్కాజిగిరి పోస్టర్‌ను మంగళవారం మహేంద్ర హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ పోటీల్లో సుమారు 50 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి జట్టుకు క్రీడా సామగ్రితోపాటు, తగిన బహుమతులు అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. – కంటోన్మెంట్, జనవరి 30

బీజేపీని గద్దె దించాల్సిందే..

కనుకుల జనార్దన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ భారత కాంగ్రెస్ సేవాదళ్ ఇన్‌చార్జి, జాతీయ సేవాదళ్ కోశాధికారి కనుకుల జనార్దన్ రెడ్డి

కంటోన్మెంట్, జనవరి 30 : దేశంలో అవినీతి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలంటే బీజేపీని గద్దె దించాల్సిందేనని దక్షిణ భారత కాంగ్రెస్ సేవాదళ్ ఇన్‌చార్జి, జాతీయ సేవాదళ్ కోశాధికారి కనుకుల జనార్దన్ రెడ్డి అన్నారు. సేవాదళ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్ కేజేఆర్ గార్డెన్‌లో దక్షిణ భారత కాంగ్రెస్ సేవాదళ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాదళ్ ప్రారంభమై 100 ఏండ్లు పూర్తయిన నేపథ్యంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్ర విజయవంతమైందన్నారు. హిందువులను, దేవాలయాలను రాజకీయ లబ్ధికోసం వాడుకుంటూ బీజేపీ పబ్బం గడుపుతుందని విమర్శించారు. దేశంలో ఉండే అన్ని కులాల, మతాల ప్రజలకు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

అరుంధతీ సేవా సంఘం కార్యవర్గం..

అరుంధతీ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడిగా మొగిలిపాక శివశంకర్, ప్రధాన కార్యదర్శి మేడి నర్సింగ్, ఉపాధ్యక్షుడిగా సతీష్, కోశాధికారిగా బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అభ్యున్నతికి అన్నివిధాలుగా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు శంకర్ అన్నారు. – అడ్డగుట్ట, జనవరి 30